# గంగా శంతనులు

## 1

గంగా శంతనుల కథ అందరికీ తెలిసినదే. రాజారవివర్మ అనే గొప్పచిత్రకారుడూ పెయింటరూ, గంగా శంతనులు గంగ ఒడ్డున విహరిస్తున్నట్టు తైలవర్ణ చిత్రం చిత్రించాడు. రవివర్మ మేనమామ గొప్పచిత్రకారుడు. రవివర్మ ఆయన చిత్రశాలలో తిరుగూతూ ఆయన్ని గమనిస్తూవుండేవాడు మేనమామ ఒక చిత్రాన్ని సగంపూర్తిచేసి అకాన్యాసుస్టాండుమీదుంచి పనిమీద వెళ్లాడు మేనల్లుడు రవివర్మ అకాన్యాసుమీది చిత్రాన్నిపూర్తి చేశాడు, మేనమామ వచ్చిచూసి సంతోషించి మెచ్చాడు. మేనల్లుడు రవివర్మకి స్కెచెస్ గీయటంనేర్పాడు తర్వాత రంగులు వేయటం నేర్పాడు రవివర్మ పెద్దవాడౌతూ వర్ణ చిత్రాలు తయారుచేస్తుండగా ఒకడచ్ పెయింటర్, పనిమీద చిత్రశాలలోకి వచ్చాడురవివర్మ ప్రతిభని కనిపెట్టాడు.

మీరు చిత్రాలు బాగానే గీస్తున్నారు, కానిరంగులు కలుపుకోటం రాదుమీకు రంగులు వేస్తుకాకుండా యేవికలపాలి, యెలారంగు లేయాలి మీకు నేను నేర్పుతాను అని నేర్పాడు శ్రద్ధగా.

రాజారవివర్మ యెంతగొప్పవాడైనాడంటే, ఆయన చిత్రించిన వర్ణచిత్రాలన్నిటికీ నకళ్లు తయారైనై నేటికి వ్యాప్తిలోవున్నాయి. ఒరిజినల్ చిత్రాలు ఒకగాలరీలో భద్రం చేశారు,ఆనాటి కళాకారులంతా పురాణగాధలు బాగాచదివి అర్థం చేసుకునేవారు,

కొంతమందికి గంగాశంతనుల పూర్వగాథ తెలియదేమో' వారి ప్రణయం ప్రేమాబాగుంటాయి: వియద్గంగ పనివుండ

ఇంద్రసభకు వెళ్లింది. ఇంద్రసభలో మునులు, రుషులూకాక యక్ష, కిన్నెర, కింపురుషగరుడ, గంధర్వులున్నారు. వియద్గంగ వలివెంలాంటి చీరధరించి, వల్కలం కట్టుకుని వెళ్లింది, బాగాగాలి వీచింది, చీరకదలాడి యెగిరింది. గంగామతల్లి అని అందరూ తలలువంచుకున్నారు. ఒకయక్షుడు మాత్రం తలవంచలేదు. వియద్గంగ ఓరగా వానివంక చూసినవ్వింది. ఇంద్రుడు వారిద్దరినీ గమనించాడు. మీరిద్దరూ భూమిమీదపుట్టి, మీసంగతి తేల్చుకోండి. అన్నాడు.

వియద్గంగకుకోపం రాలేదు. నవ్వువచ్చింది వచ్చినపని అయిపోయింది.

అలాగే స్వర్గాధిపతీ! అని వెళ్ళిపోయింది.

అష్టవసువులు ఓకబ్రాహ్మడి ఆవును యెత్తుకుపోతుంటే, బ్రాహ్మడు కోపించి, తుంటరి పనిచేశారు. భూమిమీద పుట్టండి అని శాపమిచ్చాడు.

భూమిమీద పుట్టటమంటే ద్వీపాంతర వాస శిక్షలాటిది. అండమాన్సకు వెళ్ళటానికెవరూ యిష్టపడరు.

వారు భూమిమీద పుట్టివున్న గంగామతల్లిని దర్శించి వేడుకున్నారు. తప్పుచేశాము తల్లీ శిక్ష పడింది తప్పు ఒప్పుకుని వేడుకుంటే బ్రాహ్మడు వుపాయం చెప్పాడు. మేము నీగర్భాన జన్మిస్తాము పుట్టగానే ఒక్కొక్కరినే గంగలోపారవేయి. శాపవిముక్తి కలుగుతుంది. మేము భూమి మీద వుండలేము ఇంకా తప్పులు చేయచ్చు. అని దణ్ణంపెట్టారు.

అది అనాయ్యంగాలేదు వసూ! కష్టపడి తొమ్మిది నెలలూ మోపి, బిడ్డనుగని నీళ్లలోపారేయాలా? ఒక్కబిడ్డా నాకు వద్దా? మరొకర్ని వేడుకోండి. అన్నది గంగాదేవి.

అందరికంటె చిన్నవసు యేనేరమూ ఛేయలేదు గంగామతల్లీ! మేము చేసి పనికి వాడుశావగ్రస్తుడైనాడు. ఈయెనిమిదోవసును పెంచుకోదయచూడు, ఇంకెవరూలేరు, అనిదణ్ణాలు పెట్టారు. సరే అన్నది గంగామతల్లి

గంగాదేవి బల్లకట్టునడిపేది లేకపోతే లాంచినడిపేది. ప్రియాణీకులను ఆవలిఒడ్డుకు చేర్చేది. అక్కడ యెక్కిన వారిని యీవలి ఒడ్డుకు తెచ్చేది.

శంతన మహారాజుకు వయసువచ్చింది గంగ ఒడ్డున విహరిస్తూ గంగను చూశాడు గంగయవ్వనం శంతను నాకర్షించింది, ఆమెనడిగాడు.

గంగా! నాతోవచ్చి; నన్ను పెళ్లాడి నన్ను సంతోషపెట్టు.

శంతనుని పేషల భాషలవల్ల రాజని గ్రహించింది గంగ రాజా! ఇదిరాజాజ్ఞగా అనుకుని అలాగేవస్తాను గానీ నాయిష్టానికి వ్యతిరేకంగా నీవేమీ చెప్పగూడదు, అడ్డురారాదు. అలా అయితేనే నాస్వేచ్ఛవదుల కుంటాను. అన్నది.

"అలాగే" అనిమాటిచ్చి తీసికెళ్లాడు శంతనుడు. వారికి వరసగా యేడుగురు కొడుకులు గలిగారు. ఒక్కొక్కరినీ పుట్టగానే గంగలోవదిలింది గంగ. యెనిమిదవ బిడ్డనుతీసికెళ్తుండగా శంతనుడు భరించలేక అడ్డువెళ్లాడు.

గంగా! దయచూడు. రాజ్యమేలటానికి ఒక్కకొడుకూ వద్దానాకు అడ్డుచెప్తేవెళ్లిపోతానని అడ్డుపడలేదు. మాటనిలబెట్టు కున్నాను, నీళ్లలో బిడ్డను పడవేయకు అన్నాడు.

రాజా! నీవువస్తావని తెలుసు. ఈబిడ్డను గంగలో వద అనులే. కాని నేను వెళ్ళిపోవాలి. అని పూర్వకథ చెప్పింది. వీడికి యెనిమిదవయేడు వచ్చేవరకు పెంచి తెచ్చి నీకిస్తాను. అనిపోబోయింది.! "గంగా" వెళ్ళకు. ఈఒక్క విషయంలో తప్పితే మరే విషయంలోనూ మనకు భిన్నాభిప్రాయంలేదు. వెళ్ళకు. అని వేడుకున్నాడు,

"నీకు మరోస్త్రీ అందుతుందిలే రాజా! నేను పోవాలి". అని వెళ్ళిపోయింది గంగ.

## 2

శంతను అనే భాగ్యశాలీ, గొప్పవుద్యోగస్థుము తనదీ అనే ఒకస్త్రీ అనుకూలవతీ కల్చర్డ్‌లేడీ కావాలని వెదివున్నాడు. అందేవారు నచ్చటం లేదు మందాకినీ అనే అమ్మాయిలో తన క్కావాల్సినవి కనపడిసై. చాలా ఆశపెట్టి తెచ్చేసుకున్నాడు.

మందాకినికి తెలుసు, వియ్యమూ, కయ్యమూ, నెయ్యమూ అనేవి సమానస్థాయిలో ఉన్నవారి మధ్యే జరగాలి. అని కాని శంతను చేసిన ప్రామిస్సులు వినెప్పటికి మద్యం సేవించి వట్లు నిషాయెక్కింది.

యెన్నికల ముందు నిలబడినవాడు, తాను గెలిచితీరా లని ప్రజలకు కావాల్సిన ప్రామిస్సులే చేస్తాడు బహిరంగ

సభలో. తనపార్టీమానిఫెస్టో చెపుతాడు. స్థిరమైన ప్రభుత్వం ధరలనదుపుచేయుట, మతసహనం, మైనారిటీలకు సీట్లు ఉద్యోగాలూ, ఉచితవైద్యం, ప్రాథమికవిద్య ఉచితం, చౌకగా యిళ్లూ భీమాపథకం, స్త్రీలకి సమానహక్కులూ, తండ్రి ఆస్తిలో భాగం, రాజకీయాలలో పాల్గొనే అవకాశం, ప్రసూతి శలవు, అన్నిరంగాలలో ఉద్యోగాలు, ప్రత్యేకబస్సులూ, స్త్రీ కండక్టర్లూ, డ్రైవర్లూవుండేట్టు చూస్తాము అని మానిఫెస్టో.

అదే పద్ధతిలో శంతను ప్రామిస్సులు చేసిగెలిచాడు మందాకినికి మతిబోయి యేషరతూ గుర్తురాలేదు.

వారుగార్హస్థ్య జీవితం మొదలెట్టారు చాలాప్రామిస్సు లు గాలికెగిరిపోయాయి ఒడిదుడుకులకి తట్టుకున్నారిద్దరూ. వరసగా కలిగిన సంతానాన్ని పెంచుకుంటూ మందాకిని అన్నీ భరించింది,

మొదట్లో బెట్టుగావుండి, కొన్ని ప్రామిస్సులైనా అమలు చేద్దామని శంతను ప్రయత్నించినా. ఆర్థికయిబ్బందులూ, ఉద్యోగనిర్వహణా, ధర్మవధము అనారోగ్యమొ శంతనుని లొంగదీసినై. మహారాజంతటి వాడికి ఆర్థికయిబ్బందులొస్తాయి

ప్రామిస్సుల మాట దేముడెరుగు, శంతనుడు మందాకి నిని అణచివుంచటం యెలాగూ, దూబరా చేయకుండా చూడట మెలాగూ అనే పద్ధతులు కనిబెట్టాడు,

పురుషునిదే ఆధిక్యత అని ఋజువు చేశాడు మసిబూసి మారేడుకాయ చేసి మనోహరంగా నవ్వటం నేర్చాడు.

ఇతరత్రా ఇన్వెస్టుచేస్తూ, మందాకిని పిల్లల మీదా పెట్టుబడి పెట్టాడు, మందాకిని బిడ్డల రక్తం శంతనుని రక్తమేగా. రెక్కలొచ్చేదాకా యెగరాలనే ప్రయత్నిస్తూ రెక్కలు పెరగంగానే యెగిరి ఆకాశంలో విహరిస్తూ దూరతీరాలకు యెగిరిపోయాగా,

యెనిమిదవ బిడ్డపుట్టి పెరుగుతుండగా, శంతనువేపు వారు వచ్చారు. శంతనూ అతని వేపువారూ కలిసి ఫూల్ప్రూఫ్ పథకంవేసి మందాకినికి టోపీపెట్టారు మరొకస్త్రీని [illegible] తమకులాభసాటిగా వుండేదాన్ని తెచ్చి శంతనుకు అంటగట్టాలి. మందాకినిని విడదీసి పంపేయాలి. అడటోపీ అని తెలుస్తున్నా పెట్టించుకున్నది మందాకిని,

కాశీయాత్రచేసి. గంగలోమునిగి, పరిగంగ స్నానాలు చేసి, కాశీవిశ్వేశ్వరునీ, అన్నపూర్ణాదేవినీ దర్శించుకొద్దాం, వ్యాసకాశి చూద్దాం. నీకు ఉత్తరాదిభాషలొచ్చు మాకురావు వ. దాలతోగెలవగలవు. సమర్థురాలివి, తోడురా, శంతనుకి శలవులేదు. తీరికాలేదు, అని పుచ్చేశారు,

ఒవరి బిడ్డను మందాకిని వెంటతీసికెళ్ళచ్చని, శంతను విశాలహృదయంతో అనుమతించాడు, అందరికీ డబ్బా అందించాడు. బిడ్డను చంకనేసుకుని వెళ్ళిపోయింది మందాకిని.

## 3

మందాకిని వెళ్ళాక శంతను హేపీగా ఫీలైనాడు, కాని ఆహాపినెస్ ఛాన్నాళ్లుండలేదు, ఇల్లుమానేజ్మెంట్ బాగాలేదని

మెల్లిగా తెలుసుకున్నాడు. తనవారంతా కాశీనుండి తిరిగి వచ్చేశారు గాని మందాకిని రాలేదు.

అప్పులు తీర్చాల్సి వస్తున్నది. గౌరవమర్యాదలు తరిగి పోతున్నాయి. బంధుమిత్రాదులతో కిటకిటలాడేయిల్లూ, పరిశుభ్రతా నిశ్శబ్దం కరవైనై, నౌకర్లు తగ్గిపోయారు. ఇంటిచుట్టూ పూలతోటా ఫలవృక్షాలూ పోయి అడివిలాగా అయింది. గేట్లు మూయరు, గొడ్లూగోదా జొరబడుతున్నాయి.

మందాకినిని పంపేసి పొరపాటు చేశానేమో. అది తన అయిష్టత వెల్లడించింది, కానినేను చెవిన వేసుకోలేదు, దాని గోడు వినలేదు, వున్న అధికారం దబ్బాబెచ్చించి మనుషుల్ని పంపాడు, మందాకిని యెక్కడా అందలేదని వారుతిరిగి వచ్చేశారు ఖర్చులు దండగైనాయని బాధ గలిగింది.

"అపనాశామ్ ఖుద్‌కరో, అనేసూక్తి గుర్తు వచ్చింది. శంతను మందాకిని పట్టితేవటానికి తానే నడుం కట్టాడు.

## 4

మంచి ఓర్మిపట్టి ఆరాలుతీసి శ్రమించగా మఃకోటి ఏకాదశినాడు, గంగానదిలో స్నానంచేస్తూ మందాకిని కంటబడింది మెట్లమీద నించున్నాడు శంతను.

నడుమువరకూ నీళ్లలో నిలబడి చూసింది మందాకిని. చీరరవికా తడిసి వంటికతుక్కుని ఉన్నాయి. తడిసిన తల జుట్టు నీళ్లను తాకుతున్నది.

మందాకినీ! నువ్వు యింటికిరావాలి. నేను తీసికెళ్లానికే వచ్చాను. యేమిచేస్తూ వుండిపోయావూ బల్లకట్టునడుపుతూ

యిల్లు గుర్తురాలేదా, మనుషులను పంపితే నేర్పుగా అంద లేదునువ్వు వచ్చి నీయిల్లు మవ్వుదిద్దుకోవాలి. అన్నాడు మనోజ్ఞంగా నవ్వుతున్నాడు,

శంతను తొమ్మిదో పడిలోకినడిచాడు, మందాకిని యేడో పడిలో నడుస్తున్నది, మోహంలొంగదీయగలదా? లూర్‌చేస్తే మోసపోయే వయసా?

నువ్వుపస్తావని తెలుసు మిలియనీర్ శంతనూ! లూర్ చేస్తావనీ తెలుసు. అనుభవంమీద, ప్రామిస్సులు మరిచిపో గలవనీ తెలిసివచ్చింది, ఇల్లుదిద్దుకోటమనే వాక్యానికి నానార్థా లున్నాయి. చూస్తుకూచోటం వీసమెత్తు అధికారం లేకపోవటం దూరపుబంధువులకి గూడా బహిష్కారధం పట్టాల్సిరావటం, వారి సంతానాన్ని ముద్దు చేయడు, అన్నిటికన్నా దారుణమైన అర్థం, నన్ను అగౌరవపరిచిన వారిని నువ్వేమీ అనకపోగా వారి పక్షంమాట్లాడుతూ, నువ్వూ వారియెదుటే నన్ను గేలి చేయటం. అదిదుర్భరం. వర్ధించేవాడు మనవాడైతే అని ఒక సామెతవున్నది, నన్నిప్పుడు లూర్ చేయలేవు. అని నదిమీద యీతకొట్టింది.

జరిగిందేదో జరిగిపోయింది మందాకినీ. మాటతప్పా నన్నుకో. లొంగివుండమన్నాననుకో. ప రి హా ర ం కింద యిపుడు నీకు దాసుడనౌతాను. నీకిష్టంలేనివారెవరూ, యిపుడు లోనికి రాలేరు. రానివ్వను. డబ్బువిషయంలోగూడా. నీకు తెలియకుండా గుప్తదానాలు చేయను, నీఅనుమతి మీదే మితంగా ఖర్చుచేస్తాను. ఖజానా తాళాలగుత్తి నీకొంగుకివుం

టుంది. అని శరదృతవు నాటిచంద్రునిలా ఆహ్లాదకరగా నవ్వుతున్నాడు శంతను.

ఈమాట మందాకిని నీళ్ళలో రొమ్ములవరకూ నిలబడి కనిపించింది, దానిపేరి లూర్ చేయటం శంతను మిలియనీర్ అవేపాంమిస్సులు నిషానిస్తాయి తప్పున్నచోట శిక్షవేయక అన్నిటికీ నన్నే టారెట్‌గా చేశావు తూట్లుపడేశావు చాలాగొప్ప దాన్ని సమర్థురాల్ని అనే రంగుపులిమి, వారిని బాగుచేయి, వీరికి బుద్ధిచెప్పు అని తోలేవాడివి. బాగుపడాలని వారికి తెలియదా? బాగుపడేవారిని పాడుచేసేవారూలేరు, పాడైపోయే వారిని బాగుపరిచేవారూలేరు, అందరూ దైవాన్ని ప్రతికరణ శుద్ధిగా నమ్మాలి నీఐడియా యేమనగా, నన్ను ప్లైనంబొమ్మను చేసి పొట్టలుపడేస్తూ నొక్కుతూ తీర్చిదిద్దాలని నేను బొమ్మనుగాను, బిడ్డలకు రెక్కలు రావాలని నీనొక్కులు సహిస్తూ వచ్చాను చివరికి చేజేతులా యింట్లోనించిగెంటేశావు, కుక్కలాగా వెత్తుక్కుంటూ వస్తాననుకున్నావా? అని దోసిలితో గంగ నీరు తీసి మొహాన పోసుకున్నది మందాకిని, కన్నీరు గంగలో కలిసిపోయింది,

శంతను గంగా ప్రవాహం వంక చూశాడు, జీవితప్రవాహంలో మందాకినిని కోల్పోయినట్టేతోచింది,

సరే మందాకిని, యెంత సేపు దెప్పుతావు? ఆవిషయాలు వదిలేద్దాం రావనితేలింది మందాకినీ. కాని కాని, చివరిబిడ్డ యేదీ! అని ఆశగా చూశాడు శంతను,

దాన్ని నాకిచ్చి మహోపకారం చేశావు శంతనూ మిలియనీర్! దాన్ని మాటనిలుపుకునే వారికి పెంచుకోటాని

కిచ్చాను మహారాజ్! నాపిల్లల్ని చూసి యిరుగు పొరుగూ సాటి వారు వీళ్లు మిలియనిర్ పిల్లలేనా? గొప్పవుద్యోగి పిల్లలేనా! అని గేలిచేసి పనిచేయించేవారు, చివరిబిడ్డను పెంపకానికి కివ్వమని బతిమాలిన వారు దానికి గోచీపెట్టి గుండూకొట్టించి సున్నపుచుక్కలు పెట్టి గాడిదమీద కూచోబెట్టి వూరేగించారు శంతనూ ముద్దుగాపెంచి విద్యాబుద్ధులు నేర్పి పెళ్లిచేసి, దాని ముద్దు ముచ్చటలు చూసి, దానిసంతానాన్ని ముద్దులాడుతున్నారు చదువూ సంపాదనకే ప్రాముఖ్యతయివ్వలేదు. అదే పరమపావనమునివారి ఆశయం కాదు నువ్వు పరాయి పిల్లల్ని ముద్దుచేసి తృప్తిపడు జెలసీపెంచుకోకు. అహం అణిచి వేయాలి నవ్వుతూ మాట్లాడాలి. అని ఒకటేబోధ అక్కడితో ఆగావా శంతనూ. "మనంపెంచుకుందాము. ఇవ్వమని వారి నడుగు అని గూడా అన్నావు. నీరీతి నీతులు తెలిసిపోయాయి. పోయి మరొకస్త్రీని లూర్‌చేయి. అంటున్నది.

పురుషుడుగదూ. మెట్లుదిగి నీళ్ళలోకి దిగి మందాకినిని పట్టుకోబోయాడు శంతను. మందాకిని మునిగి, గంగా ప్రవాహవేగానికి కొట్టుకుపోయింది. అందలేదు.

నదిమెట్లుయెక్కి, గంగానదీ ప్రవాహవేగాన్ని చూశాడు శంతను. మందాకిని చివరి మాటలు శంతను చెవిలో మార్మోగాయి,

/•/•/